రహదారి నిబంధనలు పాటించాలి

వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ నరేష్

ప్రజాశక్తి - ఆలమూరు

వాహనదారులందరూ రహదారి నిబంధనలు పాటించాలని ఎస్ఐ నరేష్ అన్నారు. కొత్తూరు సెంటర్ కూడలి లో ఆయన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీలు నిర్వహించారు. అంతేకాకుండా వాహనదారులకు డ్రైవింగ్ పట్ల అవగాహన, వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ వంటి వాటిని పరిశీలించారు. అలాగే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారరు. గ్రామాల కూడళ్ళలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా దుకాణదారులే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

లంక గ్రామాల్లోకి వరద నీరు

- 6.14 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల
- ఆందోళనలో లంకగ్రామాలు

ప్రజాశక్తి- యంత్రాంగం

కొవ్వూరు గోదావరి వరద నెమ్మదిగా శాంతిస్తోంది. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు 7,29,599 క్యూసెక్కుల వరద నీరు చేరింది. సాయంత్రం 6 గంటలకు నెమ్మదిగా తగ్గుతూ 6,14,762 క్యూసెక్కులకు చేరింది. ఎగువన భద్రాచలంలో సైతం నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. శనివారం సాయంత్రం 6 గంటలకు 41.10 ఉన్న నీటిమట్టం ఆదివారం సాయంత్రానికి 10 అడుగుల మేరకు తగ్గింది. సోమవారం సాయంత్రానికి వరద సాధారణ స్థితికి చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో గోదావరి వరదను తిలకించేందుకు భారీ సంఖ్యలో స్థానికులు చేరుకున్నారు. కొత్త గోదావరి నీటిలో పూలు పసుపు కుంకుమ

ఆందోళనలో లంక గ్రామాలు

మామిడికుదురు గోదావరి వరద భద్రాచలం వద్ద నెమ్మదిగా తగ్గుముఖం పట్టినప్పటికీ ధవళేశ్వరం బ్యారేజీకి దిగువన ఉన్న అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆదివారం నుంచి వశిష్ట, వైనతేయ, గౌతమి, వృద్ధ గౌతమి, తొగరపాయలలో వరద ఉధృతి పెరుగుతోంది. అప్పనపల్లి ఘాట్ వద్ద అమృతలింగేశ్వర స్వామి ఆలయం వరద నీట మునిగింది. అప్పనపల్లి, బి.దొడ్డవరం, పెదపట్నం లంకకు వెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రహదారి పాటురేవులో ఆదివారం వరద నీరు ప్రవేశించింది. కాజ్వే మునిగితే రక్షణగా ఆర్ అండ్ బి అధికారులు కాజ్వేకి ఇరువైపులా ఎర్రజెండాలు అమర్చారు. పాశర్లపూడి బాడవ రేవులో సానఘట్టం, సమీపంలో పడవ విహార కేంద్రం వద్ద వరద నీరు పోటెత్తుతోంది పెదపట్నం మధ్యలో పశుగ్రాసం వరద నీట మునగడంతో రైతులు పడవలపై పశుగాసం తరలింపు చర్యలు చేపట్టారు

వశిష్ట నదీ పాయ మధ్యలో ఉన్న తాత్కాలిక రహదారి కొట్టుకుపోవడంతో రెండు రోజులనుంచి బూరుగులంక, అరిగెలవారి పేట, ఊడిమూడిలంక, జి.పెద పూడి లంక గ్రామాలకు రవాణా వ్యవస్థ స్తంభించి పోయింది ఫలితంగా మరపడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. రానున్న రెండు రోజుల్లో వరద మరింత పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు పడవలు ఏర్పాటు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా కనకాయ లంక కాజ్ వేపై వరద నీరు ప్రవేశించడంతో వారు పి.గన్నవరం ప్రాంతానికి రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు.

కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో వరద ఉధృతిని తిలకిస్తున్న స్థానికులు

సఖినేటిపల్లి మండలంలోని వశిష్ట గోదావరి వరద నీటితో పరవళ్లు తొక్కుతోంది. సముద్రపు నీరు ఉప్పునీటితో నిండుగా కనిపించే గోదావరి జలాలు ఒండ్రు మట్టితో కలిసిన ఎర్రటి నీరు సాగర సంగమం వద్ద సముద్ర నీటిలో కలుస్తూ వరద ప్రభావాన్ని సూచిస్తున్నాయి. మండలంలోని గొంది, గుడిమూల, రామేశ్వరం, సఖినేటిపల్లి లంక, అప్పనరామునిలంక గ్రామాల లోతట్టు ప్రాంత నివాసులకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అధికారులు సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. గోదావరి వరద గ్రామాలను తాకినట్లయితే తాగునీరు, బోట్లు, ఆహారం, నిత్యవసరాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులతో రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు మాట్లాడి ప్రజల సహాయం కోరారు. సఖినేటిపల్లిరేవు, నరసాపురం మధ్య నిర్వహిస్తున్న ప్రయాణికుల పంటు రాకపోకలు ఆదివారం యథావిధిగా సాగింది.

సఖినేటిపల్లి రేవులో పంటు రాకపోకలు

వరద నీటిలో అప్పనపల్లి స్నానఘట్టం

రారెత్తిస్తున్న ఎండలు

- 35 డిగ్రీలకు పైగా నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు
- కర్ఫ్యూను తలపిస్తున్న మెయిన్ రోడ్డులు

మధ్యాహ్నం 12 గంటలకు ద్రాక్షారామం-యానాం రోడ్డు

ప్రజాశక్తి - రామచంద్రపురం

వర్షాకాలం ప్రారంభం మై వేసవి కాలానికి చెక్కు పెట్టడంతో జూన్ రెండో వారం నుండి కురిసిన వర్షాలకు వాతావరణం చల్లబడిందని భావించారు. అయితే గత 15 రోజులుగా వర్షాలు కానరావడం లేదు. ఉష్ణోగ్రతలు వేసవిని తలపించడంతోపాటు అధిక ఉక్కపోత మొదలైంది. మహారాష్ట్ర ఇతర ఉత్తర రాష్ట్రాల వర్షాలు కురుస్తున్నప్పటికీ దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం గత రెండు వారాలుగా వర్షాలు జడ కాన రావడం లేదు. తొలకరి సీజన్ మొదలైనప్పటికీ వాతావరణం పూర్తిగా చల్లబడలేదు. నిత్యం 34 నుండి 35 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. భారీగా కాస్తున్న ఎండలకు మధ్యాహ్న సమయంలో ప్రయాణికులు ఎవరు ప్రయాణాలు చేసేందుకు కూడా సాహసించడం లేదు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారి కర్ఫ్యూ వాతావరణం తలపిస్తున్నాయి. ఇక పగటి ఉష్ణోగ్రతలు ప్రభావంతో రాత్రి సమయంలోను ఉక్క పోత అధికంగా ఉంటుంది. దీంతో సామాన్యులు వృద్ధులు, పిల్లలు ఉక్క పోతతో అల్లాడుతున్నారు. ఇక మళ్లీ వర్షం ఎప్పుడు వస్తాయి వాతావరణం ఎప్పుడు చల్లబడుతుందోనని రైతులు సామాన్యులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం కోస్తున్న ఎండలు మే నెలను తలపిస్తున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలు ఉక్క పోత ఉన్న కారణంగా ప్రతి ఒక్కరూ మంచినీరు, కొబ్బరినీరు, మజ్జిగ వంటి ద్రపదార్థాలు అధికంగా తీసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

నిర్మానుష్యంగా కాకినాడ - ద్రాక్షారామం రోడ్డు

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మారుమూల ప్రాంతాలకు సైతం రహదారుల అభివద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని ముమ్మిడివరం ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు అమలాపురం ఎంపీ గంటి హరీష్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలో 50 లక్షల ఎంపి ల్యాడ్స్ నిధులతో నిర్మించిన పలు సిసి రోడ్లను ఆదివారం ఎంపి హరీష్ మాధుర్, ఎంఎల్ఎ సుబ్బరాజు సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సైతం తాగునీరు,రహదారుల అభివద్ధికి తమ కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని పేర్కొన్నారు. 3వ వార్డు పరిధిలో సుమారు రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన కాశి వాని తూము సెంటర్ నుండి చింతల మెరక సిసి రోడ్డు, 19 వ వార్డు నందు రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన రాజుపాలెం - మట్టాడి పాలెం సిసి రోడ్డును ప్రారంభించారు..అనంతరం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చెల్లి అశోక్, గుత్తుల సాయి, తాడి నరసింహారావు, గొలకోటి దొరబాబు, దాట్ల పృథ్వీరాజ్, పిల్లి నాగరాజు, మెండీ కమల తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ, ఎంఎల్ఎ

పేకేరు ఆసుపత్రి.. పని చేసేది 7 గంటలే..

సాయంత్రం 4 గంటలకే మూతపడుతున్న పేకేరు ప్రభుత్వాసుపత్రి

ప్రజాశక్తి - రామచంద్రపురం

పేరుకు 24 గంటలు పనిచేసే కేవలం 7 గంట లేనని పేకరు పరిసర ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కె.గంగవరం మండలంలోని మారుమూల ప్రాంతమైన పెకేరు ప్రభుత్వ ఆసుపత్రి పరిసర మారుమూల పల్లె సుమారు 10 గ్రామాలకు ఉపయోగపడుతుందని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి 24 గంటలు బదులు ప్రస్తుతం ఏడు గంటలే పనిచేస్తుంది. సాయంత్రం నాలుగు గంటల తర్వాత వచ్చిన రోగులు ఏం చేయాలో తోచని అయోమయ పరిస్థితికి దారితీస్తుంది. ఇక్కడ ఇద్దరు డాక్టర్లు పనిచేస్తున్నప్పటికీ సాయంత్రం నాలుగు గంటలకి తర్వాత వైద్య సేవలు అందుబాటులో ఉండటం లేదు. పేకేరు నుంచి ద్రాక్షారామ వచ్చి వైద్యం చేయించుకోవాలంటే 15 కిలోమీటర్లు ప్రయాణించవలసి ఉంది. ఈ చుట్టు పక్కలన్నటువంటి పల్లెటూరు అన్నిటికీ తేలు కుట్టినా, పాము కరిచిన, కుక్క కరిచిన, వాంతులు విరోచనాలు వంటి పట్టుకున్నా ,ఎవరికైనా ప్రమాదం జరిగిన ప్రాథమిక చికిత్స చేయడానికి ఇదే ఆరోగ్య కేంద్రం. ఆపద్భంధువు అలాంటి ఆసుపత్రి ఈ రకంగా మూతపడటం తో పలువు రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ముగ్గురు స్టాఫ్ నర్సులు ఉండవలసిన అవసరం ఉండగా ఇప్పుడు కేవలం ఒక్కరే ఉండటంవల్ల పగలు వచ్చి సాయంత్రం వరకు ఉండి తాళం వేసుకుని వెళ్లిపోతున్నారని పలువురు రోగులు తెలియజేశారు. ఇక్కడ ముగ్గురు స్టాఫ్ నర్సుకు కేవలం ఒకరే ఉన్నట్టు సమాచారం. దీని తోడు వాచ్మెన్ పోస్టు ఖాళీలు ఉండటంతో ఇక్కడ పనిచేసేందుకు ఎవరూ లేక కేవలం 7 గంటలే ఆసుపత్రి సేవలందిస్తుంది. దీంతో వచ్చే అవసరంగా రాత్రి సమయంలో ఉపయోగపడవలసిన ఆసుపత్రి సేవలు మూతపడటంతో పరిసర ప్రాంతాలు ప్రజలు వెంటనే 24 గంటలు పని చేసేలాగా చర్యలు తీసుకోవాలని దీనిపై ప్రభుత్వ అధికారుల అవసరమైన సిబ్బందిని నియమించాలని పరిసర గ్రామల ప్రజలు కోరుతున్నారు.

సాయంత్రం నాలుగు గంటలకే మూతపడిన పేకేరు ప్రభుత్వ ఆసుపత్రి ఇదే

ఖాళీ పోస్టులు భర్తీ అయితే..

పేకేరు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మిని వివరణ కోరగా వైద్యులు ఇద్దరు ఉన్నామని స్టాఫ్ నర్స్ ముగ్గురికి రెండు పోస్టులు బదిలీ కావడంతో కేవలం ఒకరే ఉన్నారని అన్నారు. దీంతో 24 గంటలు ఆసుపత్రి నిర్వహణ కష్టమవుతుందన్నారు. ఎంఎన్ఓ మెడికల్ లీవ్‌లో ఉండగా, వాచ్మెన్ పోస్ట్ కూడా ఖాళీగా ఉందన్నారు. దీంతో ఇక్కడ కాపులా ఉండేందుకు కూడా ఎవరు లేకపోవడంతో సాయంత్రం ఆసుపత్రి మూసివేస్తున్నామన్నారు. సిబ్బంది బదిలీల్లో ఖాళీ పోస్టులు భర్తీ అయినప్పుడు తిరిగి 24 గంటలు ఆరోగ్య కేంద్రం నిర్వహిస్తామని వివరించారు.

బాధితునికి మంత్రి సుభాష్ సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామంలో పురోహితుడు కావుటూరి సీతారాం కు కిడ్నీ సమస్య తో బాధపడుతున్నారడు. విషయం తెలుసుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ బాధితునికి రూ.10 వేల సాయం అందజేశారు. తను జీవనం సాగక తన కుమారుడు అఖిల్‌ను వేదం మానిపించామని, ప్రస్తుతం ద్రాక్షారామం గుడిలో పౌరోహిత్యం చేస్తున్నాడన్నారు. ఈ విధంగా తన జీవనాన్ని సాగిస్తున్నామన్నారు. వాళ్ల జీవనం కోసం ప్రతినెల రూ.10 వేలు ఇస్తాను అని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పేద బ్రాహ్మణులకు, పురోహితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేద పురుహితులకు నెలకు గౌరవ వేతనం కింద రూ. 3 వేలు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, టిటిడి బోర్డు సమీక్ష సమావేశంలో ఈ విషయానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

రూ.10 వేలు అందజేస్తున్న మంత్రి సుభాష్

కార్టూ'నిజం'



డ్రైయినేజీ సమస్యను పరిష్కరించాలి

చెముడులంక దళితవాడలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

ప్రజాశక్తి -ఆలమూరు

మండలంలోని చెముడులంక గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మెయిన్ డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని బిఎస్‌పి కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జ్ గుర్రపు కొత్తియ్య అధికారులను కోరారు. డ్రెయినేజీ పొంగి మురుగునీరు రోడ్లపై పారుతోందన్నారు. దోమలు వద్ధి చెందాయన్నారు. ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. ఈ సమస్యను గ్రామ కార్యదర్శి శ్రీ లలితకు తెలియజేసినట్లు ఆదివారం విలేకరులకు తెలిపారు. అలాగే సమస్య ఉన్న ప్రాంతంలో డ్రెయినేజీ నీరు వెళ్లే మార్గం ఇంతవరకు ఏర్పాటు చేలేదన్నారు. మురికి నీరు వెళ్లే మార్గాన్ని త్వరితగతన ఏర్పాటు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. అయితే ఎప్పటినుంచో డ్రెయినేజీ నీరు నిల్వ కోసం పంచాయతీ కొంత భూమిని కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు తెలుపుతున్నారే తప్ప ఇంతవరకు కొనుగోలు చేయలేదన్నారు. డ్రెయినేజీ నీరు పైకి రాకుండా అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ఆయన ప్రజా ప్రతినిధులను, అధికారులను కోరారు.

పంచాయతీ కార్యదర్శి వివరణ

ఇటీవల కురిసిన వర్షాలకు డ్రెయినేజీలు నిండి నీరు రోడ్లపై పారిన మాట వాస్తవమేనన్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు మా దృష్టికి తీసుకొని వచ్చారన్నారు.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

ఘనంగా ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ పుట్టినరోజు

ప్రజాశక్తి - రాజోలు

రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం మలికిపురంలోని ఆయన నివాసం వద్ద కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఎంఎల్ఎ ఆయురారోగ్యాలతో ఉండి నియోజకవర్గ ప్రజలకు మరింత సేవలందించాలని కోరుతూ ఆయన పేరుతో ప్రత్యేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం జనసేన, టిడిపి శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డెల్టా ఛైర్మన్ గుబ్బల శ్రీను, జనసేన నాయుకులు దిరిశాల బాలాజీ,గెడ్డం మహలక్ష్మీ ప్రసాద్, పినిశెట్టి బుజ్జి, టిడిపి పెద్దపురం పరిశీలకులు బోళ్ల వెంకట రమణ,రాపాక మహేష్, మంగెన నానీ, ముప్పర్తి నానీ, కట్న రాజు పలువురు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న రాజోలు ఎంఎల్ఎఎ దేవవరప్రసాద్

పలుచోట్ల సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి - యంత్రాంగం

టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాలో పలుచోట్ల సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని కూటమి ప్రభుత్వం పెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు.

రామచంద్రపురం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారానే మెరుగైన పాలన సాధ్యమని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పథంలో నడుస్తున్నామని ఎంపీ గంటి హరీష్, రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం కె .గంగవరం మండలం పామర్రు, యండగండి గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని స్థానిక ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తెలియజేస్తూ లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమం టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. **మండపేట:** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండపేట పట్టణంలోని 19, 21వ వార్డులలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటా పర్యటించి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ప్రజలను పలకరిస్తూ కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతీ కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. అభివద్ధిని ప్రతీ ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈకార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎంఎల్ఎ తెలిపారు. వార్డుల్లో ఎంఎల్ఎ వేగుళ్లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే ఇటు సంక్షేమం, అటు అభివృద్ధి అనే రెండు అంశాల్లో ఎన్నో విజయాలు సాధించామని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆదివారం మండలంలోని ర్యాలిగ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు ఆయన వివరించారు.

సర్పంచ్ వినతిపై స్పందించిన కలెక్టర్

బెల్లంపూడి లంక వాసులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా పడవ ఏర్పాటు

ప్రజాశక్తి - అమలాపురం, పి.గన్నవరం

పి.గన్నవరం మండలం బెల్లంపూడి గ్రామ సర్పంచ్ బండి మహాలక్ష్మి వినతి పై స్పందించి జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ 24 గంటలలోనే ప్రభుత్వం ద్వారా ఉచితంగా పడవను ఏర్పాటు చేశారు. బెల్లంపూడి గ్రామ ప్రజలు, రైతులు, పశు పోషకులు బెల్లంపూడి లంకలోనికి వెళ్లడానికి, సురక్షితంగా రాకపోకలు సాగించడానికి, పంట ఉత్పత్తులను, కూరగాయలను గోదావరి నది మీదగా తరలించుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్‌కు శనివారం సర్పంచ్ బండి మహాలక్ష్మి విన్నవించారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి 24 గంటలలోనే ప్రభుత్వం ద్వారా ఉచితంగా పడవను ఏర్పాటు చేశారు. ఆదివారం బెల్లంపూడి గ్రామానికి పడవను అధికారులు పంపారు. బెల్లంపూడి గ్రామ సర్పంచ్ బండి మహాలక్ష్మి, విఆర్ఓ వంకాయల వీరన్న, గ్రామస్తులు, రైతులతో కలిసి గోదావరి నదిలో పూజలు చేసి, పడవ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పడవను ఏర్పాటు చేసిన కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌కి, ఆర్‌డిఓ పి.శ్రీకర్ కి, తహసీల్దార్ పి.శ్రీపల్లవికి సర్పంచ్ మహాలక్ష్మి కృతజ్ఞతలు తెలియచేశారు.

పడవను ప్రారంభిస్తున్న సర్పంచ్ బండి మహాలక్ష్మి

జ్యూట్ బ్యాగ్‌ల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సహకారంతో మహిళలకు జ్యూట్ బ్యాగుల తయారీపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ మహిళలందరికీ ఉపాధి కల్పించే ప్రయత్నంలో భాగంగా ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు..రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి4 బంగారు కుటుంబంలో భాగంగా ఇంటికొక పారిశ్రామికవేత్తను సృష్టించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. మహిళా సాధికారతను సాధించే క్రమంలో మహిళల కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం శిక్షణకు హాజరైన మహిళా అభ్యర్థులకు, టూల్ కిట్స్, ఆప్రాన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం యూనియన్ బ్యాంక్ డైరెక్టర్ తాడి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ సీనియర్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు యథావిధిగా పిజిఆర్ఎస్

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు ఈనెల 14న సోమ వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా అర్జీ దారుల వినతులను స్వీకరిస్తామని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పిజిఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ ప్రక్రియ చేపట్ట నున్నట్టు తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు మూడు రెవెన్యూ డివిజన్ ప్రధాన కేంద్రాలలోనూ, నాలుగు మునిసిపల్ ప్రధాన కార్యాలయాలలోనూ 22 మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. అదేవి ధంగా అర్జీదారులు తమ అర్జీలను పిజిఆర్ఎస్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, నమోదైన అర్జీల పరిష్కార స్థితిగతు లు సంబంధిత సమాచా రం తెలుసుకు నేందుకు 1100 కి నేరుగా ఫోన్ చేసి సంప్రదించవ చ్చునని తెలిపారు. అర్జీదా రులు జిల్లా, డివిజన్, మండల నిర్దేశిత స్థాయిల్లోని, ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ఆశ్రయించి తమ తమ సమస్యలకు తగు పరి ష్కార మార్గాలు పొందాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

నేరాలు ఘోరాలు

ఆస్తి తగాదాలో కత్తితో దాడి

ప్రజాశక్తి - కరప

కరప గ్రామం మెరకవీధిలో ఒక కుటుంబంలో ఆస్తి తగాదాల నేపథ్యంలో కత్తితో దాడి చేసినా సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలివి.. గ్రామంలో మేరక వీధిలో బేరి రామకృష్ణ, బేరి రాజరాజేశ్వరి ఒకే ఇంటిలో నివాసం ఉంటున్నారు. వీరిద్దరు ఒకే కుటుంబానికి చెందినవారు. గత కొంతకాలం నుంచి వీరిద్దరి మధ్య ఆస్తి తగాదాలు నడుస్తున్నాయి. ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటలకు బేరి రామ కృష్ణ వియ్యంకుడు అమజాల వీరరాఘవ బిక్కవోలు నుంచి భోజనం క్యారేజ్ పట్టుకుని రామకృష్ణ ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో బేరి రాజరాజేశ్వరి ఆస్తి తగాదా విషయమై రామకృష్ణ, రాఘవతో గొడవ జరుగు తుండగా అదే సమయంలో అక్కడకు బేరి రాజేశ్వరి కొడుకు చంద్రశేఖర్ అక్కడికి వచ్చి వారిద్దరితో గొడవపడి, దగ్గరలో ఉన్న కత్తితో రాఘవ ఎడమ చేతిపై రెండు చోట్ల దాడి చేశాడు. దీంతో అతని చేతి పైన తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీత తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

చొప్పెల్ల పిహెచ్‌సిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. ఆదివారం ఆలమూరు ఎస్ఐ జి.నరేష్ తెలిపిన వివరాలు ఇవి.. శనివారం సుమారు 45 ఏళ్ల వయస్సు కలిగిన, పసుపు, నలుపు చారల టిషర్టు, ముదురు నీలం నిక్కర్ ధరించిన వ్యక్తి చికిత్స నిమిత్తం వచ్చి లోపలికి వెళ్లకుండానే కింద పడిపోయి అపస్మారక స్థితికి వెళ్లిపోయాడన్నారు. వైద్యారోగ్య సిబ్బంది అతనిని లోపలికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందాడన్నారు. దీనిపై వైద్యాధికారి ఎస్.లక్ష్మీ స్నేహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మండపేట ప్రభుత్వాస్పత్రి మార్చురీలో మూడు రోజుల పాటు మృతదేహాన్ని ఉంచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చోరీల ముఠా అరెస్ట్ : ఐదు బైకులు, చోరీ సొత్తు సీజ్

ప్రజాశక్తి -కొవ్వూరు

ఇటీవల కాలంలో పట్టణంలో వేర్వేరు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు పట్టణ సిఐ పి.విశ్వం తెలిపారు. ఆదివారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ నెల 8న కొవ్వూరులో సంస్కృత పాఠశాల సమీపంలో తొండ్రంకి కుమిరిశెట్టికి చెందిన కూల్ డ్రింక్స్ కూరగాయల దుకాణంలో చోరీకి పాల్పడ్డారు. రూ.3 వేల నగదు, కూల్ డ్రింక్స్, సిగరెట్టు ప్యాకెట్లు, హోమ్ థియేటర్ అపహరించుకుపోయారు. ఈ కేసులో రాజమహేంద్రవరం నామవరం ప్రాంతానికి చెందిన గుడ్ల సతీష్, తమ్మిశెట్టి సాయితో పాటు కొంతమూరుకు చెందిన బొండపల్లి అమృత్‌ను అరెస్ట్ చేశామన్నారు. వీరిని విచారించగా మరో ఐదుచోట్ల కొవ్వూరులో బైకులు దొంగలించినట్టు తేలిందన్నారు. వీరి నుంచి రూ.6 లక్షల సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

జూదం ఆడుతున్న 9 మంది అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

అచ్చియ్యపాలెంలో జూదం నిర్వహిస్తున్నారనే సమాచారంతో ఎస్ఐ రామ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.18 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురం శివారులో కోడిపందేలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ మెరుపు దాడుల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ దాడిలో రెండు కోడిపుంజులు, రెండు కోడి కత్తులు, పందేల కోసం సిద్ధంగా ఉంచిన రూ.3500 నగదు, బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పేకాడుతున్న నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-గోపాలపురం

చెరుకుమిల్లి గ్రామ శివారులో పేకాట స్థావరం దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. చెరుకుమిల్లి గ్రామ శివారులో పామాయిల్ తోటలో పేకాడుతుండగా పోలీస్ స్టేషన్‌కు వచ్చిన సమాచారంపై తమ సిబ్బందితో కలిసి స్థావరంపై దాడి చేసి నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2200 సీజ్ చేసినట్టు తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలు, పేకాట, కోడిపందేలు, గుండాట జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-రాజానగరం

కుటుంబ కలహాలతో భార్య ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం పాలచర్లలో చోటు చేసుకుంది. సిఐ ప్రసన్న వీరయ్య గౌడ్ తెలిపిన వివరాలు. వేమగిరి ముసలయ్యతో లలిత (33)తో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. భర్తను పనిలోకి ఎందుకు వెళ్లలేదని భార్య ప్రశ్నించడంతో ఇద్దరు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో మనస్తాపం చెందిన భార్య లలిత ఇంట్లో ఫ్యాన్ దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు.

దాడులపై వైసిపి నేత రమణారావు ఆగ్రహం

ప్రజాశక్తి - అమలాపురం

కూటమి అధికారం చేపట్టాక వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలపై దాడులు చేస్తున్నారని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నేత కుంచే రమణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమలాపురంలో ఆయన ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు.రెడ్ బుక్ పాలన లో భాగంగా ఉమ్మడి కృష్ణా జడ్‌పి చైర్ పర్సన్ ఉప్పాల హారికపై కూటమి శ్రేణులు గుడివాడలో దాడికి పాల్పడడం హేయమైన చర్యని, ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. రాష్ట్రంలో అటవిక పాలన కు చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

'ప్రజాశక్తి'తో పశుసంవర్ధక శాఖ జెడి కె.కృష్ణమూర్తి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పశువులకు సోకే ప్రమాదకరమైన వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కె.కృష్ణమూర్తి అన్నారు. జిల్లాలో పశు సంపదను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, జిల్లాలో పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో 76,502 ఆవులు, 2,82,273 గేదెలు, 1,41,229 గొర్రెలు, 1,01,870 మేకలు, 32,48,636 కోళ్లు ఉన్నాయన్నారు. పశువులకు బీమా, వ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను 'ప్రజాశక్తి'కిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.

పశువుల సంరక్షణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి.?

ఇటీవల కురిసిన, కురుస్తున్న వర్షాలకు ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో మురుగు నిలిచి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా వెలిశాయి. దీంతో మనుషులే కాదు మూగ జీవాలు కూడా దోమకాటుతో బాధపడుతున్నాయి. దోమ నుంచి పశువులకు కాపాడుకుంటే పాడి పశువుల పోషణ ఆశాజనకంగా ఉంటుంది. లేనిపక్షంలో పశువుల ఆరోగ్యం క్షీణించి, పాల దిగుబడి పడిపోతుంది. ఈ నేపథ్యంలో పశువుల సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

దోమలతో ఎటువంటి ఇబ్బందులు ఏర్పడతాయి.?

సాధారణంగా దోమల వల్ల పశువులకు ఇబ్బంది. వర్షాలు పడే సీజన్ కావడంతో సమస్య తీవ్రంగా ఉంటుంది. మురుగులో దోమలు ఉత్పత్తి చెంది పశువులపై ప్రభావం చూపుతాయి. అందువల్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి.

దోమకాటు వలన ఏయే సమస్యలు వస్తాయి.?

దోమకాటు వల్ల పాల దిగుబడిపై ప్రభావం పడుతుంది. దిగుబడి తగ్గుతుంది. మేత సరిగా తీసుకోవు. ఆకలి మందగిస్తుంది. మేత తినకపోవడంతో పశువులు బలహీనంగా తయారవుతాయి. పశువులు జ్వరం బారిన పడతాయి. పశువుల శరీర ఉష్ణోగ్రత అధికంగా పెరిగిపోతుంది. సకాలంలో పశు వైద్యులకు చూపించాలి. చర్మం దురద వచ్చి పుండ్లు పడుతుంది. దురదలు, ఇతర అలర్జీకి వైద్యుల సలహా మేరకు మందులు వాడాలి.

ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి.?

పశువులను పాక లేదా షెడ్డులోకి తరలించే ముందు దోమలు లోనికి వెళ్లకుండా చూడాలి. పశువులను షెడ్లు/పాకలో కట్టేసిన తరువాత దోమ తెరలు కట్టి తెరకు రంధ్రాలు లేకుండా చూడాలి. సాయంత్రం వేప ఆకుతో పొగ పెట్టాలి. పశువులను కట్టే పాక/షెడ్డు చుట్టూ గుబురు పొదలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలి. పశువులను కట్టేసే ప్రదేశాన్ని సిమెంటుతో ఫ్లోరింగ్ చేసుకోవాలి. తద్వారా పశువుల కాళ్ల వద్ద మురుగు, వ్యర్థాలు నిల్వ ఉండవు. షెడ్డును ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, మంచి నీటితో కడగాలి. తద్వారా వచ్చిన నీరు కాలువ ల్లోకి మళ్లించాలి. పశువుల వ్యర్థాలు, అవి తినగా వదిలేసిన మేత నిల్వ ఉంచకూడదు. ప్రాంగణాన్ని శుభ్రపరుచు కోవాలి. పశువులకు నీటిని అందించే కుడితి తొట్టెల్లో నీటిని నిల్వ ఉంచకుండా శుభ్రంగా ఉండేలా చూడాలి. పాక/షెడ్డుల్లో మేత వేసేందుకు గాడి ఎక్కువ లోతులో ఉంచుతున్నారు.

మూడు అడుగుల కన్నా ఎక్కువగా లోతులో గాడి ఉంచితే మేతలో దోమలు చేరి పశువులు మేత తినే సమయంలో వాటిని బాధిస్తాయి. కేవలం అరడుగు నుంచి అడుగు తోతు, రెండు అడుగుల వెడల్పు మాత్రమే మేత గాడి ఉండేలా చూడాలి.

పాడి రైతుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.?

పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. ఇప్పటికీ గ్రామాల్లోని షెడ్లు పెద్దఎత్తున నిర్మాణం జరిగింది. పశు వైద్య సహాయకులు రైతులకు పలు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఇప్పటివరకూ మూగజీవాలు అనారోగ్యానికి గురైతే రైతులు అందుబాటులో ఉన్న పశు వైద్య సిబ్బందిని సంప్రదించి మందులు వేసేవారు. దీంతో కొన్ని పశువులు కోలుకునేవి. మరికొన్ని గుర్తు తెలియని వ్యాధితో చనిపోయేవి.

పశువుల ఆరోగ్యానికి ఎటువంటి భరోసా కల్పిస్తున్నారు.?

పశువుకు సంక్రమించిన వ్యాధి ఏమిటో కచ్చితంగా తెలిసేది కాదు. వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల (లేబొరేటరీ) అందుబాటులో లేకపోవడంతో పశువులు చనిపోయి రైతులు నష్టపోయేవారు. లేబరటరీలు ఉంటే పశువులను కాపాడవచ్చని గ్రహించిన ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. తద్వారా మూగజీవాల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తోంది.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కార్యక్రమంలో పాల్గొన్న పొన్నమండ హైస్కూల్ 1976-77 టెన్త్ విద్యార్థులు

ప్రజాశక్తి -మామిడికుదురు

పొన్నమండ ఎస్ఆర్‌కెపి హైస్కూల్‌లో 1976-77 ఎస్ ఎస్ సి బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆదివారం గోగనమఠంలో వైనతేయ నదీ తీరాన అతిథి గృహం వద్ద ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఆనాడు చదువులు నేర్పిన గురువులు ఎన్.సూర్యనారాయణ, వి.సూర్యనారాయణ రాజు, పైడపర్తి నరసింహరావు, ఆచార్యులు పొన్నమండ హైస్కూల్ ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు హనుమంతరావులకు ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు సాగి సత్య రంగరాజు వర్మ, అప్పారి వెంకటేశ్వరరావు, అల్లు బాబురావు తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** ద్రాక్షారామ పివిఆర్ హైస్కూల్లో విద్యాభ్యాసం చేసిన 1989-90 విద్యార్థుల బ్యాచ్, 35 సంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకొని ఆనందోత్సవాల్లో నడుమ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అప్పటి విద్యార్థులలో చాలామంది సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, లాయర్లు, డాక్టర్లు, సర్పంచులు, ఇండస్ట్రియల్ అధినేతులై కలుసుకున్నారు. అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తుకుతెచ్చుకున్నారు. వారి మధ్య లేనటువంటి 15 మంది పాత విద్యార్థులను స్మరించుకుంటూ, మౌనం పాటించారు. మన బ్యాచ్‌లో ఎవరైనా ఇంకా జీవితంలో స్థిరపడకపోతే మనం కలిసి వారికి సహాయం చేయాలని పూర్వ విద్యార్థులు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తోట పుండరీకాక్షులు, నాగిరెడ్డి సతీష్ రావు.యండమూరి ఈశ్వరరావు, సంగీతం రామకృష్ణ, సత్యారామ్ పంపన గోవిందు, చెరుకు రఘు, పిల్లా వెంకటరావు, టేకుమూడి, సత్యనారాయణ, రాజేశ్వరి, నాగు, ధనలక్ష్మి, అమ్మాడి అన్వరీ, భాను తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామంలో 35 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

నగర పంచాయతీ కార్మికుల రిలే దీక్షలు

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రభుత్వం మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల డిమాండ్ల పరిష్కరించాలని ముమ్మిడివరం నగర పంచాయతీ ఇంజనీరింగ్ విభాగం(ఔట్ సోర్సింగ్) ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్‌ఫెడరేషన్ అనుబంధ సంస్థ సిఐటియు పిలుపు మేరకు నగర పంచాయతి అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు మొక్కవిల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో రిలే దీక్షలు చేపట్టారు.ఈ దీక్షలకు సిఐటియు మండల శాఖ మద్దతు తెలిపింది.ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న కార్మికులకు పూలమాలలు వేసి సంఘీభావం తెలిపింది. శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికులందరికీ జి.ఒ.నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచాలని, 5 ఏళ్లు సర్వీస్ పూర్తయిన మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీమ్ కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ విరమణ వయస్సును పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో 17 రోజుల సమ్మె కాలంలో అప్పటి ప్రతిపక్షం,ప్రస్తుత కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీని హామీలు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వంతో రెండు దపాలుగా చర్చలు జరిగినా పరిష్కారానికి నోచుకోపోవడంతో, డిమాండ్ల పరిష్కారానికి రిలే దీక్షలు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.అజయ్ కుమార్, వి వెంకటేశ్వర్లు, ఎ.సత్తిబాబు, జి.రమేష్, కె.గోవింద రాజు, వి.ప్రసాద్, కె.వెంకట శివ, కె.శరత్, జి ప్రదీప్, జి.వెంకటేశ్వర రావు, కె.శ్రీనివాసరావు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మృతుని కుటుంబానికి రూ.40 వేల సాయం

ప్రజాశక్తి - మామిడికుదురు

నగరం తాడి వారి మెరకకు చెందిన తాడి అశోక్ కుమార్ కొబ్బరి చెట్టుపై నుంచి పడి మృతి చెందారు. 2001-02 లో ఆయనతో కలిసి పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూసి చలించి రూ.40వేలు సాయాన్ని అందజేశారు. మృతుడు భార్య నాగమణి, కుమార్తెలకు ఆదివారం రిటైర్డ్ ఎంఇఒ నీతిపూడి చంద్రరావు చేతుల మీదుగా ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో దీపాటి సూర్య ప్రకాష్, జాలెం కాంతి వర్ధన్, చింతా సుధీర్, తాడి రామకృష్ణ, కొంబత్తుల వెంకటరమణ, తాడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎను కలిసిన కాలేరు పిఎసిఎస్ చైర్మన్

ప్రజాశక్తి- కపిలేశ్వరపురం, మండపేట

చైర్మన్,మెంబర్లను సన్మానిస్తున్న ఎంఎల్ఎ

కపిలేశ్వరపురం మండలం కాలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్ గా నియమితులైన బోళ్ల గోవిందరాజు మండపేట టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు పిఎసిఎస్ చైర్మన్ గా అవకాశం ఇచ్చిన ఎంఎల్ఎ వేగుళ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్, మెంబర్లు గా ఎన్నికైన ఎంఎల్ఎ వేగుళ్ల దుశ్శాలువాతో సత్కరించారు. మెంబర్లు గా కురుపూడి శ్రీను, దాసరి శ్రీను లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో గుణ్ణం సత్యనారాయణ, వల్లూరి సతీష్, బోళ్ల రమేష్, రిమ్మలపూడి అమ్మిరాజు, బండారు వీరబాబు, బొడ్డు కాశీ విశ్వేశ్వరరావు, అంగర రమణయ్య, దాసరి సుబ్రహ్మణ్యం తదితర్లు పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై పోరాటం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రాజ్యంగ వ్యతిరేక విధానాలపై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని నియోజక వర్గ రాజ్యంగ పరిరక్షణ కమిటీ పిలుపునిచ్చింది. లంక ఆఫ్ ఠానేలంక పంచాయతీ పరిధిలోని గురజాపు లంక, కూనలంక మరియు ఠానేలంక పంచాయతీ చిన పేట తదితర గ్రామాల్లో ఆదివారం 'గడప గడపకి భారత రాజ్యాంగం' పై అవగాహనా సదస్సులు జరిగాయి. కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెనుమాల సుధీర్ పెట్టా శ్రీనివాసరావు, తాటిపాక దుర్గ బాబు, కుంచె చిన బాబు, జె.సత్యనారాయణ, వాకపల్లి వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్న దానానికి దాతల విరాళాలు

ప్రజాశక్తి -మామిడికుదురు

కాకినాడకు చెందిన ఎస్‌వివిఆర్ఎస్.నాగేంద్ర శర్మ, రాజేశ్వరి, కుటుంబ సభ్యులు ఆదివారం శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.10 వేల విరాళం అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. మల్కిపురం వాసులు రుద్ర రాజు రామరాజు, సత్యవతి కుటుంబ సభ్యులు రూ.10వేలు విరాళాలు అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ తెలిపారు

శాలివాహనులకు ఎంఎల్‌సి సీటు కేటాయించాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

రాజకీయంగా వెనుకబడి ఉన్న శాలి వాహనులకు కూటమి ప్రభుత్వం ఎంఎల్‌సి సీటు కేటాయించాలని జిల్లా అధ్యక్షులు మానేపల్లి వీరబ్రహ్మం కోరారు. మాచవరంలో దాలిపెత్తి భీమేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం జిల్లా సమావేశం జరిగింది. జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు త్రిమూర్తులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సమావేశంలో జిల్లా సలహాదారుడు దొడ్డిపట్ల శ్రీనివాస్, మంతిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముక్తేశ్వరంలో సత్తిబాబును సత్కరిస్తున్న టిడిపి నాయకులు

సత్తిబాబుకు ఘన సన్మానం

ప్రజాశక్తి - అయినవిల్లి

అంబాజీపేట మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్‌గా నియమితుడైన మోర్త సత్తిబాబును స్థానిక కూటమి నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ముక్తేశ్వరం కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఆయనను దుస్సాలువాలతోను పూలమాలలతోనూ సత్కరించారు. సత్తిబాబును పలుఈ కార్యక్రమానికి పూలమాలలతోనూ దుశ్శాలువాలతోనూ సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముందు వారు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సరెళ్ళ సత్యనారాయణ, బడుగు భాస్కర్ జోగేష్, గుమ్మల సాగర్, కుసుమ బహుగుణ, కాకర బాబ్జి, మోర్త వెంకటేశ్వరరావు, పెట్టా పండు తదితరులు పాల్గొన్నారు.

300 మందికి ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి- కొత్తపేట

కొత్తపేట సందీప్ ఐ క్లినిక్ ప్రాథమిక కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 300 మందికి ఉచితి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ చైర్మన్ బండారు పెద వెర్రియ్య (చిట్టిబాబు) తెలిపారు. శిబిరాన్ని ఎపిఎస్‌పిఎఫ్ కొండా నరసింహారావు, అలివేలు మంగతాయారు ప్రారంభించారు. రాజమహేంద్రం వారిచే ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేంద్ర బాబు ఆరుమిల్లి 165 మంది రోగులకు 'బోన్ మినరల్ డెన్సిటీ' పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులు అందజేశారు. సందీప్ ఐ క్లినిక్ వారిచే కంటి పరీక్షలు 128 నిర్వహించి వారిలో 22 మందికి అవసరాల గుర్తించి కంటి అకిరా ఆసుపత్రికి సిఫార్సు చేసినారు ఉచితంగా ఆపరేషన్ చేయించి మందులు అందజేస్తారని తెలిపారు మరో ముఖ్య అతిథిగా ప్రముఖ శిల్పి రాజ్ కుమార్ వడియార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అతిథులకు చిట్టిబాబు దంపతులు దుశ్శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

కొత్తపేటలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

తామరపల్లిలో 200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని తామరపల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించార. ఈ శిబిరంలో సుమారు 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులు అందజేశారు. గ్రామ సర్పంచ్ తోకల మంగా శ్రీనివాస్ ఆధ్వర్యంలోఈ వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరంలో డాక్టర్ గోలి వెంకట శ్రీనివాస్, డాక్టర్ బెల్లంకొండ రాజశేఖర్ సేవలందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెక్కంటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తామరపల్లిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

యోగా పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురంలో ఈ నెల 6న స్టేట్ యోగా పోటీల్లో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన అడ్డగల ఉషశ్రీ ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు సీనియర్ విభాగానికి ఎంపికైంది. ఉషశ్రీ ఈ పోటీల్లో పాల్గొంటారని యోగా గురువు డాక్టర్ యోగా శ్రీనివాస్ ఆదివారం తెలిపారు.

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE, PEDDAPURAM
A.S.No.85 / 2018
Between:
Nekkanti Rama Rao ...Appellant/Plaintiff
and
1) Mekala Sri Rama Anjaneyulu and another ...Respondents/Defendants
To:
R1: Mekala Sri Rama Anjaneyulu, S/o. (Late) Narasimha Rao, Jr. Asst. D.L.P.O. Office, Peddapuram, R/o. D.No.2-88, Simhadri Nagar, Valasapaka, Kakinada.
పై నెంబరు అప్పీలు దావాలో 1వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు అప్పీలు సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హజరు నిమిత్తం ది.25-07-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అప్పీలు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
బోయనపల్లి రాధాకృష్ణ
A.అనిల్‌కుమార్ రాజా
అడ్వకేట్స్, డో.నెం.6-1-9, జవహార్ వీధి
కాకినాడ, కాకినాడ జిల్లా, సెల్: 9440323951

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE, KAKINADA
A.S.No.230 / 2019
Between:
Baki Srinivasa Rao ...Appellant/Plaintiff
and
1) Baki Adilakshmi (died)
2) Baki Narasimha Murthy
3) Dupana Kanaka Ratnam
4) Byreddi Chitti Laxmi
...Respondents/Defendants
To: R3: Dupana Kanaka Ratnam, W/o. Venkata Ramana, Hindu, Housewife, D.No.4-14, Kovvada, Kakinada Rural.
R4: Byreddi Chitti Laxmi, W/o. Byreddi Apparao, Hindu, Housewife, D.No.21-50-9, Pedagantyada, Gajuwaka, Visakhapatnam District.
పై నెంబరు అప్పీలు దావాలో 3వ మరియు 4వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హజరు నిమిత్తం ది.21-07-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అప్పీలు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
బోయనపల్లి రాధాకృష్ణ
A.అనిల్‌కుమార్ రాజా
అడ్వకేట్స్, డో.నెం.6-1-9, జవహార్ వీధి
కాకినాడ, కాకినాడ జిల్లా, సెల్: 9440323951

మహారాజశ్రీ 3వ అదనపు సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టు:కాకినాడ
OS 982/2019
Between:
గంగాబత్తుల వెంకట భూషణ్ రావు ...వాది
మరియు
నందూరి మణి @ మాణిక్యాలరావు వగైరా ...ప్రతివాదులు
3వ ప్రతివాది:
నందూరి మహాలక్ష్మి D/o నందూరి మణి @ మాణిక్యాలరావు R/o Door No.33-3-4, వుద్రింకలవారి వీధి, పెద మార్కెట్, కాకినాడ, కాకినాడ అర్బన్ మండలం.
4వ ప్రతివాది:
నందూరి శేఖర్,S/o నందూరి మణి @ మాణిక్యాలరావు R/o Door No.33-3-4, వుద్రింకలవారి వీధి, పెద మార్కెట్, కాకినాడ, కాకినాడ అర్బన్ మండలం.
పై నెంబర్ దావాలో 3 మరియు 4 ప్రతివాదులైన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఎన్ని పర్యాయములు సమన్లు పంపినప్పటికి తీసుకొనక కాలయాపన చేస్తునందువల్ల మీ హాజరు నిమిత్తం ది.21-07-2025 తేదీన ఉదయం గం.10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హజరయ్యి మీ ఆక్షేపణలు ఏమైన ఉన్నచో కోర్టు వారికి తెలుపగలరు లేనిచో పై దావా మీ పరోక్షమున తీర్పు ఇచ్చెదరు.
కూన వెంకట్రావు
అడ్వకేట్, అరవిందనగర్,
Door No.2-7, పండూరు జంక్షన్,
కాకినాడ రూరల్ మండల్

IN THE HONOURABLE COURT OF THE I ADDL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.
I.A.1526/23 in O.S 168 /19.
BETWEEN:
Y. Sanni Babu and others **PETITIONERS/PLAINTIFFS.**
And
A. LAKSHMI KUMAR and another **DEFENDANT/Respondents**
Respondents: N. 3 to 4.:
3.Smt Yerramsetti Lakshmi
W/o Late Sanni Babu aged 55 years,
4. Yerramsetti Narasamnma
D/o Late Sanni Babu aged about 45 years,
5.Yerramsetti Naga Raju
S/o Late Sanni Babu,
All No 3 to 5 of the above Respondents are residing at D.No. 1-21-7/1, Rajarapu veedhi, Near Nookalamma Temple, kondayyua palem, Kakinada. Proposed parties as Defendants No. 3 to 5.
SUIT SUMMONS
Where as the above named petitioner/Plaintiff has filed a petition to implead the legal representatives of Plaintiff No. 1 on record wherein You are hereby Summoned to appear in the Honourable Court in Person or through a Pleader duly instructed and able to answer all material question relating to the petition or who shall be accompanied by some person able to answer all such questions on the **13-08-2025 at 10.30 a.m.,** to answer the same and File counter within 30 days from the date of receipt of this Notice and in default of your appearance on that day and hour before mentioned, the suit will be heard and determined in your absence.
(By order of the Honourable Court)
PURREY APPA RAO, Advocate.
Door No. 12-10-02, Prakasarao Peta, Visakhapatnam.
Mobile No.98493 57747

IN THE HONOURABLE COURT OF THE I ADDL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.
I.A.1525/23 in O.S 168/19.
BETWEEN:
Y. Sanni Babu and others **PETITIONERS/PLAINTIFFS.**
And
A. LAKSHMI KUMAR and another **DEFENDANT/Respondents:**
Respondents: N. 3 to 4.:
3.Smt Yerramsetti Lakshmi
W/o Late Sanni Babu aged 55 years,
4. Yerramsetti Narasamnma
D/o Late Sanni Babu aged about 45 years,
5.Yerramsetti Naga Raju
S/o Late Sanni Babu,
All No 3 to 5 of the above Respondents are residing at D.No. 1-21-7/1, Rajarapu veedhi, Near Nookalamma Temple, kondayyua palem, Kakinada. Proposed parties as Defendants No. 3 to 5.
SUIT SUMMONS
Where as the above named petitioner/Plaintiff has filed a petition to condon delay set a side the abatement in bringing the legal representatives of Plaintiff No. 1 on record wherein You are hereby Summoned to appear in the Honourable Court in Person or through a Pleader duly instructed and able to answer all material question relating to the petition or who shall be accompanied by some person able to answer all such questions on the **13-08-2025 at 10.30 a.m.,** to answer the same and File counter within 30 days from the date of receipt of this Notice and in default of your appearance on that day and hour before mentioned, the suit will be heard and determined in your absence.
(By order of the Honourable Court)
PURREY APPA RAO, Advocate.
Door No. 12-10-02, Prakasarao Peta, Visakhapatnam.
Mobile No.98493 57747

ప్రకటన
మహారాజశ్రీ గౌరవనీయులైనVII అడిషనల్ జిల్లా అండ్ సెషన్సు కోర్టు పెద్దాపురం
OP 213/2024
(DIVORCE OP)
బిట్వీన్
కదారి రాజా ...పిటిషనర్
మరియు
కదారి జోత్స్న ...రెస్పాండెంటు
పిటిషనర్ అయిన కదారి రాజా S/o. చంద్రరావు, రెస్పాండెంటు అయిన కదారి జోత్స్న W/o. రాజా D/o.నక్కా చిన సూరిబాబు (లేటు) మండపం గ్రామం, శంఖవరం మండలం, కాకినాడ జిల్లా అనువారిపై DIVORCE OP No.213/2024 గా గౌరవనీయ VII అడిషనల్ జిల్లా అండ్ సెషన్సు కోర్టు పెద్దాపురంలో కేసు దాఖలు చేసి ఉన్నారు. పై నెంబరు కేసులో కోర్టు వారి నుండి రెస్పాండెంటుకి ఎన్నిసార్లు నోటీసులు , సమన్లు పంపినా తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. రెస్పాండెంటు హజరు నిమిత్తం గౌరవనీయ కోర్టు వారు కేసు వాయిదా ది.17-07-2025వ తేదీన వేసి ఉన్నారు. ది.17-07-2025వ తేదీన రెస్పాండెంటు స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరై తమ ఆక్షేపణలు తెలియ చేసుకొనవలసినదిగా ఆవిధంగా హజరు కాకుండా ఆక్షేపణలు తెలియచేయని యెడల రెస్పాండెంటు పరోక్షమున కేసు తీర్మానించబడునని కోర్టు వారి ఆర్డరుపై ఈ ప్రకటన ద్వారా తెలియ చేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఆర్డరుపై)
N.V.V.S.S.N.L.Devi
అడ్వకేట్, ఏలేశ్వరం
9989359545